# ప్రస్తావన

విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన రాజవంశాల వారి పరిపాలన తీరు తెన్నులు, నన్నెంతగానో ఆకర్షించాయి. అందువల్లనే భూతపురి సుబ్రహ్మణ్యశర్మ గారి రచనలపై పరిశోధన చేయడం జరిగింది. డా॥ జి. దామోదర నాయుడు గారి ప్రోత్సాహంతో నా కోరిక నెరవేరింది.

"భూతపురి సుబ్రహ్మణ్యశర్మ రచనలు - పరిశీలన" అనే ఈ వ్యాసం ఐదు ప్రకరణాలుగా విభజించడం జరిగింది. భూతపురి సుబ్రహ్మణ్యశర్మగారి రచనలైన శ్రీమదాంధ్రాభ్యుదయము, శ్రీకృష్ణభారతము అను చారిత్రక కావ్యాలు విజయనగర చరిత్రకు సంబంధించినవి. ఇవి రెండే గాక అనేక రచనలు చేశారు. (పరమార్థశ్రీ నాసదీయ సూక్తం, గాయత్రీ మంత్రార్థం; నమకం చమకం, శ్రీభద్రాచల సుప్రభాతమ్; అహల్యా సంక్రందనం, శ్రీకృష్ణదౌత్యము) ఇతర రచనలను గూర్చి సంక్షిప్తంగా చర్చించడం జరిగింది.

మొదటి ప్రకరణం భూతపురి సుబ్రహ్మణ్యశర్మగారి జీవిత, రచనల పరిచయానికి ఉద్దేశింపడం జరిగింది. ఇందులో భూతపురి సుబ్రహ్మణ్యశర్మగారి వంశం, జననం, బాల్యం, విద్యాభ్యాసం, ఉద్యోగ జీవితం, సంతానం, ఇష్టాలు, సాహిత్య సృజన, కవితా గురువులు, అవధానాలు, రేడియో, టి.వి ప్రసారాలు, ఇతర రచనల్ని గూర్చి ప్రస్తావించడం జరిగింది.

రెండవ ప్రకరణం శ్రీమదాంధ్రాభ్యుదయము, శ్రీకృష్ణభారతము అను చారిత్రక కావ్యాల ఇతివృత్తాన్ని తెలియజేయడం జరిగింది. ఈ రెండు చారిత్రక కావ్యాల్లోని ఇతివృత్తము విజయనగర సామ్రాజ్యానికి సంబంధించింది.

శ్రీమదాంధ్రాభ్యుదయము, శ్రీకృష్ణభారతము, కావ్యాల్లోని ప్రధాన, అప్రధాన పాత్రల్ని భూతపురి సుబ్రహ్మణ్యశర్మగారు ఎలా తీర్చిదిద్దినారో మూడవ ప్రకరణంలో పరిశీలింపబడింది.

నాల్గవ ప్రకరణంలో విజయనగర రాజుల వంశం, మతం, సామాజిక స్థితి, వృత్తులు, వర్తకం, న్యాయం - శిక్ష, రాజ్యాదాయం, ఆచారవ్యవహారాలు, సాహిత్య స్థితిని గురించిన విషయాలను ఉత్తర గ్రంథాలతో పరిగాని గ్రంథాలను వెల్లు అధ్యయనం చేసి వివరించటం జరిగింది.

శ్రీమదాంధ్రాభ్యుదయము, శ్రీకృష్ణభారతము అను చారిత్రక కావ్యాల ఆధారంగా ఆయా కావ్యాల్లోని వర్ణనలు అనే అంశం ఐదవ ప్రకరణంలో పరిశీలించబడింది.

పై ఐదు ప్రకరణాలు శ్రీమదాంధ్రాభ్యుదయం, శ్రీకృష్ణభారతం, అను చారిత్రక కావ్యాల ఆధారంగా రూపొందించబడ్డాయి. మిగిలిన రచనల్లో చాలా భాగం అముద్రితాలు. వాటిని గురించి సంక్షిప్తంగా పేర్కొనటం జరిగింది.

ఉపసంహారంలో "భూతపురి సుబ్రహ్మణ్య శర్మ రచనలు - పరిశీలన" ద్వారా చేసిన పరిశీలనలో తేలిన వివిధ విషయాలను సమీక్షించటం జరిగింది.